క్లుప్తంగా

వాహనాల తనిఖీ



చిగురుమామిడి: తనిఖీ చేస్తున్న పోలీసులు

చిగురుమామిడి: మండలంలోని ముదిమాణిక్యం క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ప్రొబేషనరీ ఎస్సై జె. అరుణ్ ఆధ్వర్యంలో ఇందుర్తి–కొహెడ ప్రధాన రహదారిపై తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, లైసెన్స్, వాహనపత్రాలు లేకున్నా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. వెంట పీసీలు లింగారెడ్డి, రాజు, అనిల్ తదితరులున్నారు.

జమ్మికుంట: పట్టణంలోని మోత్కులగూడెం అంబేడ్కర్ చౌరస్తా వద్ద టౌన్ సీఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. డ్రంకెన్‌డ్రైవ్‌లో నలుగురిపై కేసు నమోదు చేశామన్నారు.

నలుగురిపై కేసు నమోదు

జమ్మికుంట: భూ వివాదంలో చంపుతానని బెదిరించిన నలుగురిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మున్సిపల్ పరిధి ధర్మారం గ్రామంలో పాత మొగిలిని ఆదే గ్రామానికి చెందిన పోతుల రాయమల్లు, శోభ, ఓదెమ్మ, శ్రీనివాస్ భూమి విషయంలో చంపుతామని బెదిరింపులకు పాల్పడగా బాధితుడి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

ఆత్మహత్యలను నివారిద్దాం



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

జమ్మికుంట: మండలంలోని తనుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కుటుంబ, ఆర్థిక సమస్యలు, మార్కులు తక్కువ వచ్చాయని తల్లిదండ్రులు మందలించారని క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్నారని మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు. గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఆత్మహత్యలకు పాల్పడి తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చేయొద్దని, సమస్యలకు పరిష్కారం వెతుక్కోవాలన్నారు. సూసైడ్‌లు నివారిద్దాం అంటూ ఆత్మహత్యల వల్ల జరిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు కృష్ణవేణి, తేజస్విని, దేవిశ్రీ, కీర్తి, రాధిక, శైలజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్లాంటు బహూకరణ



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న దాత

చొప్పదండి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం సిరిపురం రామ్మూర్తి రూ. అరవై వేల విలువ చేసే ఆర్వో వాటర్ ప్లాంటును శుక్రవారం బహూకరించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య దంపతుల బంధువు రామ్మూర్తి యూఎస్‌ఏలో నివాసం ఉంటున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ఆర్వో వాటర్ ప్లాంటు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దాత వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి, సిరిపురం రాజేందర్, రమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందిస్తున్న మిత్రులు

హుజూరాబాద్: మండలంలోని సింగాపూర్ గ్రామానికి చెందిన నీరటి కిరణ్ ఇటీవల మృతిచెందాడు. బాల్యమిత్రులు మృతుడి కుటుంబానికి రూ.22500 అందించారు. కార్యక్రమంలో మిత్రులు శ్రీకాంత్, సంపత్, విజేందర్‌రెడ్డి, వంగల సాగర్‌రెడ్డి, చందర్ తదితరులున్నారు.

గంగాధర: మండలంలోని వివేకానంద విద్యాలయం విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం చందాలు వేసుకొని అనాథ పిల్లలకు ఆర్థికసాయం అందించారు. గోదావరిఖనికి చెందిన ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ అనే బాలల సంరక్షణ సంస్థ ప్రతినిధులు అనాథ పిల్లల కోసం రూ.12,589 సేకరించారు. స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి సంస్థ ప్రతినిధులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ అనంతరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.



ఆర్థికసాయం చేస్తున్న విద్యార్థులు, టీచర్లు

కానరాని రక్షణ చర్యలు

- హైవే పనులతో తరచూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- హెచ్చరిక, సూచరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రయాణికులు



కల్వర్టు వద్ద ఎలాంటి రక్షణ చర్యలు లేని దృశ్యం

మానకొండూర్: నేషనల్ హైవే–563 రహదారి పనులు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. రోడ్డు పనుల్లో భాగంగా కల్వర్టులు నిర్మించే ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టక పోవడంతో అనేక మంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. మానకొండూర్, శంకరపట్నం మండలాల మీదుగా నేషనల్ హైవే పనులు సుమారు 20 కిలోమీటర్ల మేర జరుగుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం కారణంగా పనులు దక్కించుకున్న డీబీఎల్ కంపెనీ అక్కడక్కడ ఇష్టం వచ్చినట్టు పనులు చేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వెళ్లే విధంగా ఓ క్రమ పద్ధతిలో పనులు చేపట్టడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము, ధూళితో రాత్రి వేళ రోడ్డు కనిపించడం లేదని వాపోతున్నారు. కల్వర్టు నిర్మించే చోట వాహనాలను మళ్లిస్తున్నారు. ఈ క్రమంలో కల్వర్టుల వద్ద రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో శంకరపట్నం మండలం గద్దపాకకు చెందిన ఓ యువకుడు మానకొండూర్ మండలం ఖాదర్‌గూడెం వద్ద చేపట్టిన ఓ కల్వర్టు వద్ద రాత్రివేళ పడి పోయాడు. ఇతర వాహనదారులు గమనించి స్థానికుల సహాయంతో ద్విచక్ర వాహనదారుడిని కల్వర్టు గుంతలో నుంచి బయటకు తీశారు. తీవ్ర గాయాలపాలైన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చారు. అదే కల్వర్టు వద్ద ఇప్పటివరకు ముగ్గురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యారు. ఖాదర్‌గూడెం స్టేజీ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు వద్ద గ్రామానికి చెందిన కీసరి రామయ్య టీవీఎస్ ఎక్సెల్‌పై వస్తూ మూడు మీటర్ల లోతు ఉన్న గుంతలో పడిపోయాడు కాలు, చేతి, ఛాతీ భాగాల్లోని ఎముకలు విరిగి ఆసుపత్రిలో చేరాడు. ఆ తదుపరి రోజు కల్వర్టుల వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. వంకర టింకర రోడ్డుపై ఏ వాహనదారుడు ఎటువైపు వెళ్తున్నాడో అర్థం కాకుండా ఉంది. ఓ వైపు దుమ్ము, దూళి, మరో వైపు కనిపించని రక్షణ చర్యల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయి. రాత్రి వేళ కనిపించేలా రేడియం స్టిక్కర్లు వేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. పనులు జరిగే ప్రాంతం వద్ద వాహనదారులకు కనిపించేలా రేడియం స్టిక్కర్లు, ఇతర రక్షణ చర్యలు చేపడితే ప్రమాదాలు జరగకుండా అరికట్టవచ్చు.

భయం భయంగా వాహనాలు నడుపుతున్నాం



నేషనల్ హైవే పనులు ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. అరకిలోమీటరు పరధిలోనే అనేక మలుపులున్నాయి. హెచ్చరిక, సూచిక బోర్డులు లేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోజూ ఏం జరుగుతుందో, ఏ వాహనదారుడు ఎటువైపు నుంచి వస్తాడో తెలియక భయం భయంగా వాహనాలు నడుపుతున్నాం.

– కుక్క అంజయ్య, వాహనదారుడు

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు



చొప్పదండి: పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శనివారం నుంచి సోమవారం వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 14న ఎదురుకోలు, 15న శ్రీలక్ష్మీ నారాయణ వాణి హిరణ్య గర్భ కల్యాణ మహోత్సవం, 16న రథయాత్ర ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆలయంలో జ్ఞాన సరస్వతి మాత, లలితాదేవి, లక్ష్మీదేవి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, మానసాదేవి, సుబ్రహ్మణ్య స్వామి కొలువై ఉండగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలో శోభాయాత్ర చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అర్హులకు 'డబుల్' ఇళ్లు కేటాయించాలి



మాట్లాడుతున్న వడ్లూరి వాసు

హుజూరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిరుపయోగంగా మారుతున్నాయని, అర్హులకు వెంటనే కేటాయించాలని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా పంపిణీ చేయలేకపోయిందని కాంగ్రెస్ సర్కార్ వెంటనే పంపిణీ చేయాలన్నారు. డబుల్ ఇళ్ల పంపిణీ తర్వాతే ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. సమావేశంలో నాయకులు మారముల్ల కిరణ్, సందేలా వెంకన్న, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడీపీవో



సీమంతం చేస్తున్న సీడీపీవో, మహిళలు

సీమంతం, అన్నప్రాసన

గన్నేరువరం: మహిళా సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని సీడీపీవో శ్రీమతి అన్నారు. మండలంలోని పారువెల్ల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేశారు. మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని, మహిళలు బాగుంటేనే ఇల్లు సంతోషంగా ఉంటుందని, అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామానుజాచార్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇశ్రత్ సుల్తానా, గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న తహసీల్దార్ రమేశ్

చిగురుమామిడి: సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని, పంచాయతీ సిబ్బంది అభివృద్ధిపై ప్రత్యేక చొరవచూపాలని తహసీల్దార్ ఎం. రమేశ్ కోరారు. శుక్రవారం సుందరగిరి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. తాగునీటి సమస్య, మిషన్‌భగీరథ లీకేజీలను తక్షణమే మరమ్మతు చేయిస్తామన్నారు. మురుగుకాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని సిబ్బందికి సూచించారు. నవాబుపేట్ రోడ్డు పక్కన ఉన్న ఇళ్లకు తాగునీటి సౌకర్యం కోసం పైపులైన్ వేస్తామన్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని గ్రామస్తులు కోరారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు భారతీదేవి, రాజయ్యత తహసీల్దార్ ఘనంగా సన్మానించారు. అనంతరం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్, పంచాయతీ కార్యదర్శి మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మానకొండూర్: మండలంలోని చెంజర్ల కొండపలకల, గట్టు దుద్దెనపల్లి గ్రామాల్లోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని ఏఈ లక్ష్మణమూర్తి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

హుజూరాబాద్: పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా శనివారం మధ్యాహ్నం మూడుగంటల నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కొత్తపల్లి, తుమ్మనపల్లి, బోర్నపల్లి గ్రామాల్లో కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలన్నారు.

వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి, వీణవంక గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ సురేశ్ తెలిపారు. వీణవంక, పోతిరెడ్డిపల్లి, రెడ్డిపల్లి, కనపర్తి, శ్రీరాములపేట, నర్సింగాపూర్, హిమ్మత్‌నగర్, గోవిందాపూర్, విలాసాగర్ గ్రామాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 వరకు సబ్‌స్టేషన్ మరమ్మతు దృష్ట్యా అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు గమనించాలని సూచించారు.

నేడు చెక్కుల పంపిణీ

వీణవంక: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ ఉంటుందని మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుకతిరుపతిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అందజేయనున్నారని లబ్ధిదారులతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు.

నియామకం



నరేశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్: కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ గ్రామ అధ్యక్షుడిగా తాళ్లపల్లి నరేశ్‌గౌడ్‌ను మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి నియమించగా, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నరేశ్‌గౌడ్ శుక్రవారం నియామక పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్, తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఎండీ ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ సురేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం అశోక్, సాయిచరణ్, మహమ్మద్ అజారుద్దీన్, మహ్మద్ పాల్గొన్నారు.

అల్లు అర్జున్ అరెస్టు సరికాదు

హుజూరాబాద్: సినీనటుడు అల్లుఅర్జున్ అరెస్టును ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో ఖండించారు. బెడ్‌రూం వరకు వెళ్లి అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. సినిమా విడుదల రోజు థియేటర్ల వద్ద రద్దీ విపరీతంగా ఉంటుందని ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి చెడ్డపేరు వస్తుందని మండిపడ్డారు.



జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఆర్‌పీలు



తిమ్మాపూర్: టోల్‌గేట్ వద్ద ఆర్పీలను అడ్డుకున్న పోలీసులు



హుజూరాబాద్ పోలీసుస్టేషన్‌లో ఆర్పీలు

ముందస్తు అరెస్టు

హుజూరాబాద్: డిమాండ్లు పరిష్కరించాలని హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ధర్నాకు హుజూరాబాద్ నుంచి సీఆర్‌పీ, సీఎల్‌ఆర్‌పీలు తరలి వెళ్తున్నారనే సమాచారంతో శుక్రవారం ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీసుల అదుపులో సీఆర్‌పీలు రమాదేవి, స్వరూప, అనూష, శోభా, భాగ్యలక్ష్మి, వినోద, అరుణ ఉన్నారు.

జమ్మికుంట: సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్పీలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.

తిమ్మాపూర్: సమస్యల పరిష్కారం కోసం మెప్మా ఆర్పీలు శుక్రవారం హైదరాబాద్ బయల్దేరారు. అనుమతి లేకపోవడంతో ఉమ్మడి కరీంనగర్ ఆర్పీలను మండలంలోని రేణికుంట టోల్‌ప్లాజా వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మున్సిపల్ మెప్మా సిబ్బంది ఆర్పీలను హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండించారు. ఏడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధను చెప్పుకునేందుకు హైదరాబాదులోని ఆఫీస్‌కి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు.



సైదాపూర్: వెన్కెపల్లి గ్రామ నడిబొడ్డున చెత్త డంపు చేస్తుండటంతో పందులకు ఆవాసంగా మారింది. దోమలు వృద్ధి చెందడంతోపాటు రోగాలబారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ పాడుబడిన బావిని పూడ్చివేయగా ఖాళీ స్థలం ఏర్పడింది. దీంతో గ్రామస్తులు చెత్తను ఖాళీ ప్రదేశంలో పడేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది చెత్తను తొలగించడం లేదని, సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
బి. రాజేశ్వర్‌రావు, జీపీ కార్యదర్శి, సెల్ నం: 7732049475

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజ లను ఆదుకునేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు, ఉపాధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, దేవయ్య, సంపత్ గౌడ్, నాయకులు ప్రేమ్‌కుమార్, సంపత్, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, సంపత్, సంతోశ్, కుమారస్వామి పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం రైతువేదికలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు కల్యాలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బస్వయ్య, నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: ప్రభుత్వం ప్రజా వైద్యానికి ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. తిమ్మాపూర్ పీహెచ్‌సీకి మంజూరైన కొత్త అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. జిల్లా వైద్యఆరో గ్యశాఖాధికారి వెంకటరమణ, వైద్యులు అరుణ, కిరణ్, సాహితి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణగౌడ్, నాయకులు శ్రీనివాస్‌రావు, ఎస్.కొండల్‌రావు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, రాము, రమేశ్ పాల్గొన్నారు.

ఎస్‌జీటీయూ గన్నేరువరం మండలశాఖ కార్యవర్గం



గడ్డం శ్రీనివాస్

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్‌లో శుక్రవారం జరిగిన ఎస్‌జీటీయూ జిల్లా శాఖ సమావేశంలో గన్నేరువరం మండల శాఖ కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి ప్రకటించారు. అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర మధు, గౌరవ అధ్యక్షురాలిగా రాచకొండ శిరీష, ఉపాధ్యక్షులుగా ఒంటెల సునీత, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, కార్యదర్శులుగా ప్రసన్నకుమారి, కాసర్ల రజిత, రవీందర్, కిరణ్‌కుమార్‌గౌడ్ నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉకంటి విజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గడప శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్‌ఎంను కలిసిన జేఏసీ నాయకులు



వినతిపత్రం అందిస్తున్న జేఏసీ నాయకులు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, మాజీ ఉపప్రధాని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణకు సహకరించాలని జేఏసీ నాయకులు ఆర్టీసీ కరీంనగర్ ఆర్‌ఎంను కోరారు. ఈమేరకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రెండున్నరేళ్ల క్రితం మహనీయుల విగ్రహాలను నెలకొల్పినప్పటికీ ఆవిష్కరించకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. విషయంపై ఆర్‌ఎం రాజు స్పందించారు. అధికారులతో మాట్లాడి ఆవిష్కరణకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. జేఏసీ కన్వీనర్లు సంపత్, శంకర్, రాజయ్య,లక్ష్మణ్, అంబాల సతీష్ కన్నం లక్ష్మణ్, కోమ్ము సంపత్, సముద్రాల మల్లేశం, వెంకన్న పాల్గొన్నారు..

మురుగుతో చెరువునీరు కలుషితం కావొద్దు

హుజూరాబాద్: మురుగునీరు గుండ్ల చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్ అధికారులకు సూచించారు. మురుగునీరు చెరువులో చేరడంతో నీరు కలుషితమవుతుందని పలువురు హుజూరాబాద్ ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా నేపథ్యంలో శుక్రవారం ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం అధికారులతో పలు విషయాలపై చర్చించారు. నీరు కలిషితం కాకుండా చూడాలన్నారు. వెంట ఆర్డీవో సీహెచ్ రమేష్ బాబు, తహసీల్దార్ కె. కనకయ్య, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఆర్ఐ శేఖర్‌లున్నారు.

ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్ సందర్శన

వీణవంక: మండలంలోని కొండపాక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌ను నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్స్ కమిటీ సభ్యులు సందర్శించారు. 2023లో సబ్‌సెంటర్‌కు క్వాలిటీ సర్టిఫికెట్ రావడంతో సబ్‌సెంటర్‌లో నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. రిజిష్టర్‌ను తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. నేషనల్ టీం సభ్యులు డాక్టర్ భరత్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, మెడికల్ ఆఫీసర్ ఉన్నారు.

విద్యార్థినికి అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

హుజూరాబాద్: పట్టణంలోని అల్ఫోర్స్ జీనియస్ పాఠశాల ఒకటో తరగతి విద్యార్థిని లియా ఇటీవల అయోధ్యలో నిర్వహించిన భరతనాట్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి శుక్రవారం విద్యార్థినిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.